# ప్రజాజ్యోతి
## కరీంనగర్
### రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

గురువారం 9 జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10


## చోరీలు, గంజాయి అక్రమ రవాణాపై కఠిన నిఘా ఉంచాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

బీర్ పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల పరిశీలన





## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా..

# ప్రత్యేక చర్యలు

- వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, మిషన్ భగీరథ శాఖ అధికారులు నీటి నాణ్యతను పరీక్షించాలి
- పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -08 (ప్రజాజ్యోతి) జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పంచాయతీరాజ్ ఇతర శాఖల అధి. కారులు చర్యలు తీసుకుంటూ.. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ సేవలపై జిల్లా సమీకృత కార్యాలయాల

## పరిశోధనల్లో నూతన సాంకేతికతలను అందిపుచ్చుకోవాలి

– ఆచార్య ఉమేశ్" – ఔషధ ఆవిష్కరణలపై సదస్సు



కరీంనగర్ టౌన్, జులై 08 (ప్రజాజ్యోతి ) శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో "సహజ సిద్ధ ఔషధాల ఆవిష్కరణలో కృత్రిమ మేధస్సు పాత్ర" అనే అంశంపై ఒకరోజు సదస్సు నిర్వహించారు.?ఈ కార్యక్ర ామానికి శాతవాహన ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన సాంప్రదాయ వైద్య విజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికత అయిన కృత్రిమ మేధస్సుతో అనుసంధానించడం ద్వారా మానవాళికి ఉపయోగపడే అద్భు తమైన, సురక్షితమైన సరికొత్త ఔషధాలను కనుగొనవచ్చని అన్నారు. పరిశోధనల్లో ఇలాంటి నూతన సాంకే తికతలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.?ఈ సదస్సుకు గౌర వ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పెద్దపల్లి మాట్లాడుతూ సహజ సిద్ధమైన మూలికా ఉత్పత్తులకు



## అట్టహాసంగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విద్యార్థులకు నోటుబుక్కులు, పండ్లు పంపిణీ.. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు

కరీంనగర్ బ్యూరో, జులై 08( ప్రజాజ్యోతి ) ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊట్కూరు నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ



## మహిళ సమైక్య సంఘం భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

సుల్తానాబాద్ జూలై 8 (ప్రజా జ్యోతి ) సుల్తానాబాద్ మున్సిపల్ పరి ధి లోని సుగ్లాంపల్లిలో మహిళ సమైక్య సంఘం భవన నిరా ్మణ పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ ారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మహిళల ఆర్థిక, సామాజిక

## ఏరియా ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**-రూ.26 వేల కనీస వేతనం**

**-రూ.25 లక్షల ప్రమాద బీమా హెల్త్ కార్డులు,**

**ఇ ఎస్ ఐ. పి ఎఫ్. సౌకర్యాలు కల్పించాలీ**



**వేములవాడ,జూలై,8:ప్రజాజ్యోతి**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్నప్పటికీ కార్మికులకు ఇప్పటికీ హెల్త్ కార్డులు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వారికి వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటుఇ ఎస్ ఐ. పి ఎఫ్. వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా, గౌరవ సుప్రీంకోర్టు పేర్కొన్న “సమాన పనికి సమాన వేతనం” సూత్రాన్ని అమలు చేసి, కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలకు రూ. 26 వేల కనీస వేతనం చెల్లించాలని, రూ. 25 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారి హరీష్, మారవేణి మహేష్, శ్రీనివాస్, నాగరాజు, మౌనిక, మమత, కృష్ణవేణి, శారద, కళ, రాజేశ్వరి, రాజేష్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**కొనరావుపేట, జూలై.8(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండల కేంద్రంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ తండ్రి ముత్తయ్య, ఇటీవలే మృతి చెందగా అలాగే బావుసాయిపేటకు చెందిన పోకల మధుకర్, వెంకట్రావుపేటకు చెందిన బిట్టు ప్రశాంత్ ,కుమార్తె గుండె సంబంధిత వ్యాధితో మృతిచెందగా వారి కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతని వెంట బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బిజెపి నాయకులకు సర్ పై బూత్ స్థాయి సమావేశం

**గంభీరావుపేట జులై 8 (ప్రజా జ్యోతి);** బీజేపీ కేంద్ర, రాష్ట్ర, జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల స్థాయి బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ-2) సమావేశం బుధవారం భాజపా మండలం అధ్యక్షులు కోడె రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు సర్ సహ ఇంచార్జ్ మల్లారపు సంతోష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ, పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యకలాపాలపై చర్చిస్తూ, రాబోయే ఎన్నికలలో బీజేపీ విజయానికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి బూత్‌ను బలంగా మార్చి, ప్రజల ఓటర్ నమోదు ప్రక్రియలు గుర్తించి పరిష్కరించే దిశగా పార్టీ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ



మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సర్పంచ్ పొన్నాల మహేష్ బండ దేవయ్య బిఎల్ఎ 2 నాయకులు స్వామి నాగరాజు గౌడ్ సర్వోత్తమ్ సత్యం మధు రవీందర్ దేవేందర్ నాయక్ లింగం దేవేందర్ యాదవ్ దేవరాజు శ్రీనివాస్ చారి శ్రీనివాస్ నర్సింలు బాలయ్య రాజు శ్రీశైలం శంకర్ నవీన్ లు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో రోడ్డు ప్రమాదం



**తిమ్మాపూర్ జూలై 8 ( ప్రజాజ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన అంజిరెడ్డి కుమారుడు కేతిరెడ్డి సిద్ధార్థ రెడ్డి ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు ఈ క్రమంలో బుధవారం కళాశాలకు బయలుదేరి వెళుతుండగా శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల మూలమలుపు వద్ద ఆర్టీసీ బస్సు వెనుక నుండి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం పై నుండి సిద్ధార్థ కిందపడిపోగా గాయలైన సిద్దును గమనించిన స్థానికులు వెంటనే హాస్పిటల్ కు తరలించారు.

## ఇల్లంతకుంట మండల నూతన గౌడ సంక్షేమ సంఘం కార్యవర్గ నియామకం

**ఇల్లంతకుంట జూలై 8(ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల గౌడ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్ బుధవారం రోజు ఈ సందర్భంగా రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం సంఘం అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరుతూ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు మండల . ఉపాధ్యక్షులుగా ముత్యం బాలగౌడ్,కోహెడ భాస్కర్ గౌడ్,బండారు మహేష్ గౌడ్, గుండ వెంకటేశం గౌడ్,ప్రధాన కార్యదర్శిగా కోహెడ రాజయ్య గౌడ్,అధికార ప్రతినిధులుగాబత్తిని మల్లయ్య గౌడ్, ముత్యం అమర్ గౌడ్,కోశాధికారిగా బండారు నరేష్ గౌడ్,మీడియా ప్రతినిధులుగాబండారి శ్రీనివాస్ గౌడ్, నాయిని తిరుపతి గౌడ్,ప్రచార కార్యదర్శులుగా గొట్టిపర్తి అంజయ్య గౌడ్,వంగ జ్ఞానేశ్వర్ గౌడ్,దొమ్మాటి అనిల్ గౌడ్,ముంజ భాస్కర్ గౌడ్,కార్యనిర్వాహణ సభ్యులుగా నాయిని మల్లేశం గౌడ్,గోనేపల్లి వెంకటేశం గౌడ్,కోలా సంపత్ గౌడ్ఉత్కం మల్లయ్య గౌడ్,సుదగోని రాములు గౌడ్,కార్యవర్గ సభ్యులుగాసుదగొనినారాయణ గౌడ్,సారా శంకర్ గౌడ్,కొమిరె లక్ష్మణ్ గౌడ్,పొన్నం రమేష్ గౌడ్,బత్తిని సత్తయ్య గౌడ్,ఆఫీస్ ఇంచార్జులుగా రంగు రజిని గౌడ్,పిల్లి లచ్చయ్య గౌడ్ లతోపాటు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఆహ్వానితులని తెలిపారు

## వైయస్సార్ కు ఘన నివాళులు



**సుల్తానాబాద్ జులై 8 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్‌లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రజా సంక్షేమ పాలన చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన కొండూరి రవీందర్ రావు

**గంభీరావుపేట జూలై 8 (ప్రజా జ్యోతి);** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కోటలింగం కుమారుడు కోట అనిల్ మరియు బంగ్లా రమేష్ గౌడ్ కుమారుడు అన్వేష్ గౌడ్ కు టుంబ సభ్యులను బుధవారం నా ఫ్స్కాప్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, చేరాల వెంకట స్వామి గౌడ్, సింగారపు నాగరాజ్ గౌడ్, ఎగదండి స్వామి,



గంధడప్ రాజు, బండ రమేష్, బిక్షపతి, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గర్భిణీల ఆరోగ్య సంరక్షణ, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి



పెద్దపల్లి ప్రతినిధి, జూలై 8 ప్రజా జ్యోతి: జిల్లాలో గర్భిణీల ఆరోగ్య సంరక్షణతో పాటు వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. వై. పవిత్ర అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆరోగ్య పర్యవేక్షకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో గర్భిణీల నమోదు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, అవసరమైన వైద్య సేవలందజేతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి గర్భిణికి నాణ్యమైన మాతృ ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసార వ్యాధుల నివారణ చర్యలను ముమ్మరం చేయాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి వెంటనే పరీక్షలు నిర్వహించి సకాలంలో చికిత్స అందించాలని సూచించారు. అనంతరం నెలవారీ నివేదికలను సమీక్షించి, అన్ని నివేదికలను సకాలంలో ఖచ్చితమైన వివరాలతో సమర్పించాలని అధికారులకు సూచించారు. శాఖకు సంబంధించిన అన్ని ఆరోగ్య కార్యక్రమాలను లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. శ్రీరాములు, కార్యక్రమ అధికారులైన డా. సుధాకర్ రెడ్డి, డా. లక్ష్మీ భవాని, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి రమేష్, జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారి దయామని, ఆరోగ్య సామాజిక అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## స్వప్న కాలనీలో డ్రైనేజీ పూడిక పనులు ప్రారంభం



సుల్తానాబాద్ జూలై 8 ( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపాలిటీ 12వ వార్డులోని స్వప్న కాలనీలో డ్రైనేజీ పూడిక తొలగింపు పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యగా ఈ పనులు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ పుష్పలత, కౌన్సిలర్ అమీర్‌శెట్టి శ్రావణ్ రాకేష్ తో పాటు పలువురు కౌన్సిలర్లు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కొనరావుపేటలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి, 77 వ జయంతి వేడుకలు



కోనరావుపేట.జూలై.8(ప్రజాజ్యోతి) దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, 77 వ జయంతి వేడుకలు కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి టపాకాయలు పేల్చారు. అనంతరం రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి రైతు పండుగను ఘనంగా జరుపుకున్నారు .రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రైతులు అభినందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సత్యం, మాట్లాడుతూ డా: వైయస్. రాజశేఖర్ రెడ్డి, రైతు సంక్షేమానికి పేద ప్రజల అభ్యున్నతికి జీవితాంతం కృషిచేసిన మహానేత అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. అలాగే కొనరావుపేట మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రైతు భరోసా, సాగునీటి సౌకర్యాలు మెరుగుదల,వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో. సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య యాదవ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బోయిని దేవరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర రవీందర్, సర్పంచులు కాశీరాం ,నాగభూషణం, ఆత్మ కమిటీ మెంబర్ ధర్మయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సత్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకన్న, ప్రభాకర్, మల్లారెడ్డి, సదానందం, మనోజ్, రవి, వినయ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం

### -.ఆగస్టు 6 నుండి 14 వరకు సిపిఐ పాదయాత్రను విజయవంతం చేయాలి

### - సిపిఐ పార్టీ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి




పెద్దపల్లి ప్రతినిధి జూలై 8 ప్రజా జ్యోతి; కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఆగస్టు 6 నుండి 14 వరకు పెద్దపల్లి జిల్లాలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రోజున పెద్దపెల్లి జిల్లా కేంద్రాల్లో సిపిఐ కార్యాలయం కామ్రేడ్ గౌతమ్ గోవర్ధన్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చాడ వెంకట రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రపంచ వినాశకుడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అని, ప్రపంచాన్ని తానే శాసించాలని, తన మాటే నెగ్గాలని, తన మాట వినని ఏ దేశమైనా తన టార్గెట్ చేసి ఆ దేశ నాశనానికి ట్రంప్ ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని, ఈ విధానాన్ని భారతప్రధాని నరేంద్ర మోడీ ఆమోదం తెలుపుతూ ట్రంప్ కు భయపడుతున్నారని నరేంద్ర మోడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి సర్కార్ మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత ప్రజా కార్మిక విధానాలు అమలు చేస్తుందనీ, మతోన్మాదం పేరుతో దేశంలో మారణ హోమాన్ని సృష్టిస్తూ, రాముడి పేరుతో అయోధ్యలో రామాలయం కట్టి, వందల కోట్ల రూపాయల చందాలు మాయం చేశారని, దోచిన వారిపై ఇంతవరకు చర్యలు లేవని, దేశంలో మసీదులు, చర్చిలు ఉండకుండా చేయాలనే లక్ష్యంతో భారతదేశాన్ని హిందూ దేశంగా చూడాలని ఆకాంక్షతో బిజెపి సర్కార్ పని చేస్తుందని, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దుష్టపాలన వ్యతిరేకంగా మరియు రాష్ట్ర ప్రభుత్వం పేదల పాలిట చేస్తున్నటువంటి పాలనకు వ్యతిరేకంగా ఆగస్టు 6 తారీకు నుండి 14 తారీకు వరకు పెద్దపెల్లి జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో పాదయాత్ర కార్యక్రమాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టడం జరుగుతుందని ఈ పాదయాత్రను జిల్లా వ్యాప్తంగా సిపిఐ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకరన్న మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు కార్మిక వ్యతిరేక విధానాలు మతోన్మాదం నిరుద్యోగం అవినీతి అక్రమాలకు సంబంధించి సెప్టెంబర్ ఒకటిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో జరిగే బహిరంగ సభను జయప్రద చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందశీ, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి సునీల్, గోశిక మోహన్ ,కే కనకరాజు, కోడం స్వామి, మడికొండ ఓదెమ్మ, తాళ్లపల్లి మల్లయ్య, సిపిఐ కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మూలసాల గ్రామ కరోబార్ మామిడి కొమురయ్యకు ఘన నివాళు లర్పించిన ..మాజీశాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి జులై 8 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి మండలంలోని మూలసాల గ్రామ కరోబార్ శ్రీ మామిడి కొమురయ్య గారు ఇటీవల రంగంపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న కన్నుమూశారు.ఈ విషాద వార్త తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు ఈరోజు మూలసాల గ్రామానికి వెళ్లి మామిడి కొమురయ్య గారి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ శంకరయ్య,వంశీ, ఐలయ్య,నాయకులు ఉన్నారు.

# ఘనంగ వై ఎస్ ఆర్ జయంతి వేడుకలు

**ఇల్లంతకుంట జూలై 8 (ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదప్రజల అభ్యున్నతి కోసం చేసిన అనేక సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుని కొనియాడారు ఉమ్మడి రాజ్యంలో ప్రతి పెదగడపకు సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు ఈ కాం



ర్యక్రమ ంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తీగల పుష్పలత ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు ఏ ఎమ్ సి వైస్ ఛైర్మన్ ప్రసాద్ యాస తిరుపతి రమేష్ పాసుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# కోనరావుపేట మండలంలో ప్లాస్టిక్ రహిత ధర్మారం లక్ష్యంగా ముందడుగు....



**కొనరావుపేట, జూలై.8(ప్రజాజ్యోతి)**పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, ప్రభుత్వం చేపట్టిన ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయడంలో కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో గ్రామంలోని కిరాణా దుకాణాలు, వ్యాపార సంస్థలలో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వాడుతున్న దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు. ఈ తనిఖీల్లో గ్రామసర్పంచ్ మిర్యాలకర్ బాలాజీ, గ్రామ ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్,వార్డు సభ్యులు కీసర కావేరి,పొన్నం లక్ష్మి,తంగళ్ళపల్లి సంధ్య , మండల పంచాయతీ అధికారి ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శి పాల్గొని వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఏకపక్షంగా ప్లాస్టిక్ కవర్లు, నాణ్యత లేని ప్లాస్టిక్ సంచులను వాడటం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, వాటిని వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ బ్యాగులు, జనపనార సంచులను వాడాలని సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే భారీ జరిమానాలు ఉంటాయని స్పష్టం చేశారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థ డ్రై రీసోర్స్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హరిప్రసాద్

**కరీంనగర్ కార్పొరేషన్, జులై 8(ప్రజాజ్యోతి ):-?**కరీంనగర్ నగరపాలక సంస్థకు చెందిన హౌజింగ్ బోర్డ్ డ్రై రీసోర్స్ సెంటర్ ను బుధవారం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హరిప్రసాద్ సందర్శించారు. నగరంలో చెత్త సేకరణ నిర్వహణ ప్రక్రియ నేపథ్యంలో డీఆర్ సీసీ సెంటర్‌లో జరుగుతున్న రీసైక్లింగ్ పనులను నిశితంగా తనిఖీ చేసి పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణ వివరాలు, తడి చెత్త ద్వారా కంపోస్టు తయారీ, పొడి చెత్త వ్యర్థాల రీ సైక్లింగ్ జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిఆర్ సీసీ సెంటర్లో పొడి చెత్తను వేరు చేస్తున్న పద్దతి పై నిర్వాహకులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ... నగర పరిశుభ్రతలో తడి చెత్త పొడి చెత్త నిర్వహణ ప్రక్రియ ఎంతో కీలకమన్నారు. నగరాన్ని స్వచ్ఛ కరీంనగర్‌గా మార్చడంలో డ్రై రీసోర్స్ సెంటర్ల పా



త్ర ఎంతో ప్రాధాన్యత కలిగినదన్నారు. చెత్తను ఎక్కడికక్కడ శాస్త్రీయంగా వేరుచేసి రీసైక్లింగ్ చేయడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. డిఆర్ సీసీ నిర్వాహకులు పొడి చెత్తను ప్లాస్టిక్, అట్టముక్కలు తదితర వస్తువులను సెగ్రిగేషన్ చేసి వాటి వివరాలను నమోదు చేస్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు స్వామీ, రమేష్, సానిటేషన్ సూపర్ వైజర్ శ్యామ్ రాజ్, డీఆర్ సీసీ కేంద్రం నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ సమైక్య సంఘం భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**సుల్తానాబాద్ జూలై 8 (ప్రజా జ్యోతి )** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని సుగ్లాంపల్లిలో మహిళ సమైక్య సంఘం భవన నిరాణ పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, స్థానిక కౌన్సిలర్ ఈర్ల స్వరూప్ శేఖర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల పునరవస కేంద్రంలో అన్నదానం



**సుల్తానాబాద్ జూలై 8 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ తూర్పాటి భార్గవ కృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో ఆయన 11వ రోజు కార్యక్రమం సందర్భంగా స్థానిక మానసిక వికలాంగుల ఆశ్రమంలో సుల్తానాబాద్ ఫోటో ఒ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని బాధితులకు భోజనం వడ్డించి, భార్గవ కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు యెల్ల రాజు, సుల్తానాబాద్ అసోసియేషన్ కోశాధికారి మేరుగు హరీష్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు గంధం రాజేష్, తుమ్మ రాజ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడికి రూ.5 వేల ఆర్థిక సాయం చేసిన కౌన్సిలర్ భాకం సాయికిరణ్



**సుల్తానాబాద్ జులై 8 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు సుభాష్‌నగర్‌కు చెందిన గడ్డం శ్రీనివాస్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ బుధవారం ఆయన నివాసానికి వెళ్లి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. చికిత్స కోసం అవసరమైతే హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రికి తన సొంత వాహనంలో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తానని, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.గత కొంతకాలంగా శ్రీనివాస్ కుటుంబానికి తోడుగా నిలుస్తున్న కౌన్సిలర్ సాయికిరణ్ సేవలను స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో ఆరేపల్లి కిరణ్, ఆరేపల్లి హేమన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు సర్పంచులు



సుల్తానాబాద్ జులై 8( ప్రజా జ్యోతి ) సుల్తానాబాద్‌లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో కదంబాపూర్ సర్పంచ్ కర్రె గట్టయ్య, కనుకుల సర్పంచ్ కర్రె కవిత కుమార్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు, నాయకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. గర్రెపల్లి--కదంబాపూర్--కనుకుల--పెగడపల్లి తారు రహదారితో పాటు గ్రామాల అభివృద్ధిలో కొత్తగా చేరిన నాయకుల సహకారాన్ని వినియోగించుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్ మారుతి రెడ్డి



గంభీరావుపేట జులై 8 ( ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను బుధవారం తహసిల్దార్ మారుతి రెడ్డి సందర్శించి పిల్లలకు నాణ్యమైన ఆహారం మెనూ ప్రకారం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. వీరి వెంట మండల ఎంఈఓ సంతి గంగారం ఉన్నారు.

## సెప్టెంబర్ నాటికి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పనులు ప్రారంభించాలి: సీడీఎంఏ అధికారిణి శ్రీదేవి



కరీంనగర్ కార్పొరేషన్, జులై 8(ప్రజాజ్యోతి ):- పట్టణాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్' పథకం పనులను రాబోయే సెప్టెంబర్ మాసం నాటికి ప్రారంభించేందుకు తగిన చర్యలు తీస్కోవాలని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ (సీడీఎంఏ) అధికారిణి శ్రీదేవి అన్నారు. బుధవారం హైదరాబాద్ సీడీఎంఏ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం నుండి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పలువురు ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు వీడియో కాన రెన్స్ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. " అర్బన్ ఛాలెంజ్ ఫం డ్" స్కీంలో ప్రతిపాదించిన పలు ప్రాజెక్టుల పై సుదీర్ఘంగా చర్చించారు. చేపట్టబోయే ప్రాజెక్టుల పనుల వారిగా సిద్ధం చేసిన ప్రణాళికలు, టెం...

# వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్

**ఆధ్వర్యం లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ;**

కొత్తపల్లి/జులై 8 , (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గం,బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్ లు , పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా నిరంతరం ఎంతోమందికి సేవ చేస్తూ, రాజకీయాలలో ముందుకు వెళుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. నరేందర్ రెడ్డి గారు భవిష్యత్



లో ఉన్నత స్థాయి కి వెళ్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన బీసీ రాజ్యాధికార సమితి నాయకులు లక్ష్మీ రాజ్యం, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు ఎడపల్లి వంశీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చేసిన సేవలతోనే అధికారులకు గుర్తింపు

**- మేనేజర్ కు వీడ్కోలు పలుకుతున్న గ్రామస్తులు**



కోనరావుపేట, జులై.8(ప్రజాజ్యోతి) అధికారులకు చేసిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని సర్పంచ్ మల్యాల స్వామి దాస్, అన్నారు. కొనరావుపేట మండలం కనగర్తిలోని బ్యాంక్ ఆఫ్ బరోడా లో మేనేజర్ గా పనిచేసిన రమేష్, బదిలీపై వెళ్లగా అతని స్థానంలో కార్తీక్, నియమితులయ్యారు నూతన మేనేజర్ కు స్వాగతం పలుకుతూ మేనేజర్ కు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఇద్దరినీ ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ. అధికారులు చేసిన సేవలతోనే గ్రామీణ ప్రజల్లో గుర్తింపు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి, వార్డు సభ్యుడు బెంద్రం శ్రీనివాసరెడ్డి ,నాయకులు రావులపల్లి మైపాల్ రెడ్డి, గంగారెడ్డి ,పోగుల లచ్చిరెడ్డి, బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు

**- గుంతల రోడ్లకు మోక్షం.. క్షేత్రస్థాయిలో పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పట్టణాభివృద్ధి**

**మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత**

వేములవాడ,జులై.8:ప్రజాజ్యోతి.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వేములవాడ పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. పట్టణంలోని పలు వార్డుల్లో గుంతలమయంగా మారిన రహదారులపై బుధవారం మొరం వేసే పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు? ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో పట్టణ ప్రజలకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గుంతల కారణంగా ప్రమాదాలు జరగకుండా రహదారులను ప్రయాణానికి అనుకూలంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ?స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్



ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ సాధికారిక సంఘం పోతుగల్ గ్రామ అధ్యక్షుడిగా గీ స శంకర్ నియామకం



**ముస్తాబాద్, జూలై 8:( ప్రజా జ్యోతి )**
బీసీ సాధికారిక సంఘం పోతుగల్ గ్రామ అధ్యక్షుడిగా గీ స శంకర్‌ను నియమించారు. ఈ నియామకాన్ని బీసీ సాధికారిక సంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్, ముస్తాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా మెంగని మనోహర్ మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యం కోసం బీసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.
బీసీలను అవమానించే ధోరణిని సహించబోమని హెచ్చరిస్తూ, హామీలు అమలు కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు, బీసీ కులాలు, ఉపకులాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్, అంబేద్కర్ సేన జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంచు మల్లన్న, మండల ఉపాధ్యక్షుడు మాచర్ల బాలయ్య, జిల్లా నాయకుడు తోట ధర్మేందర్, గోదా శ్రీనివాస్, పారిపెల్లి శ్రీనివాస్, నిమ్మల కనకయ్య, ఈర్ల బాలకిషన్, ఈర్ల విద్యాధర్, నాళ్ల బాలరత్నం, వంగ దేవయ్య గౌడ్, నిరటి బాలయ్య, రేపాక బాలనర్సు, కాలేరు రవీందర్, కావటి కిషన్, రాగం వెంకట్రాజం, వాల్మీకి సంతోష్, తన్నీరు మాధవరావు, వెన్నెమునేని రామచంద్రరావు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడు గీ స శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# అట్టహాసంగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### విద్యార్థులకు నోటుబుక్కులు, పండ్లు పంపిణీ.. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు



**కరీంనగర్ బ్యూరో, జులై 08( ప్రజాజ్యోతి )** ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊట్కూరు నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ కుమరవాడి హైస్కూల్‌లో ఎన్ఎస్‌యూఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 100 మంది విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు నోటుబుక్కులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ విద్య, ఉపాధి రంగాల్లో ఊట్కూరు నరేందర్ రెడ్డి చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ చౌక్‌లో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిమ్ ఫహాద్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించగా, కమాన్ సమీపంలో ఎన్ఎస్‌యూఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. బస్టాండ్ వద్ద జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మునిగంటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. చింతకుంటలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరగగా, దేశ్‌రాజ్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. తెలంగాణ చౌక్‌లో జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా విద్యారంగానికి నరేందర్ రెడ్డి అందిస్తున్న సేవలు విశేషమైనవని, సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధింపజేసి జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో విద్యార్థులు స్థిరపడేలా కృషి చేస్తున్నారని కొనియాడారు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి ఎదిగి తెలంగాణ విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందడం ఆయన కృషికి నిదర్శనమన్నారు. అలాగే రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. వీఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు సైతం వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఎన్యుమరేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి



**గంభీరావుపేట జులై 8 ( ప్రజా జ్యోతి)** ఎన్యూమరేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని తహసిల్దార్ మారుతీ రెడ్డి సూచించారు. బుధవారం గంభీరావుపేట మండలం కేంద్రంతో పాటు నాగంపేట పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. భర్తీ చేసిన ఎన్యుమరేషన్ ఫారంలు ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కోరారు. తప్పులు లేకుండా బి ఎల్ ఏ లు ఎన్యుమరేషన్ ఫారాలు చూసుకోవాలని అన్నారు. గడువులోపు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. పోలింగ్ కేంద్రంలో ఎన్యుమరేషన్ తీరును పరిశీలించారు. బి ఎల్ ఓ లకు తగు సూచనలు సలహాలు చేశారు.

## రైతు సంబరాలలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ,జులై,8:ప్రజాజ్యోతి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రైతు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై రైతులకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమ లు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందని అన్నారు. రైతు భరోసా నిధుల విడుదలతో సాగు పెట్టుబడుల భారం తగ్గి, రైతులకు ఆర్థికంగా ఎంతో ఊరట లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.

## మంగళపల్లిలో సర్ కార్యక్రమం



**చొప్పదండి ,జూలై 8 (ప్రజా జ్యోతి):** ఓటర్ జాబితా సవరణ (సర్),కొత్త ఓటర్ జాబితా కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మంగళపల్లి బిఎల్ఎ బడుగు నరేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగల శేఖర్ ఆధ్వర్యంలో ఓటర్ సవరణ వివరాలు గ్రామస్తులకు తెలియజేశారు. కొత్త 100 మంది జాబితాను మంగళపల్లి గ్రామంలో నమోదు చేశారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుల నరసన్న

కరీంనగర్ కలెక్టరేట్, జులై 08 (ప్రజాజ్యోతి ) కరీంనగర్‌లో ప్రముఖ విద్యావేత్త, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. నరేందర్ రెడ్డిను కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. విద్యా రంగంలో డా. నరేందర్ రెడ్డి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆకుల నరసన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని డా. నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అనర్హుల ఓట్లు తొలగించడమే సర్ ముఖ్య ఉద్దేశం



**చొప్పదండి, జూలై 8 (ప్రజా జ్యోతి):** సర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఓటర్ల జాబితాలో మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను తొలగించి, దోషరహిత మైన తుది ఓటర్ల జాబితాను రూపొందించడమేనని చొప్ప దండి మండల తాహసిల్దార్ నవీన్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం బి ఎల్ ఓ ల సమావేశంలో మాట్లాడారు. అధికారులు ఇంటికి వచ్చినప్పుడు ఓటర్లు తమ వివరాలను, ఫొటోను సరిచూసుకుని, అందులో సంతకం చేసి వారికి అందించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ మానస గంగయ్య,కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి ,అశోక్, మున్సిపల్ కమీషనర్ నాగరాజు, ఎంపీడీవో వేణుగోపాల్ ,కొండగట్టు ఆంజనేయస్వామి ఉత్సవ కమిటీ అధ్యక్షులు, ఇప్ప శ్రీనివాసరెడ్డి, డి టి (ఎన్నికలు) రిశ్మా, గిర్దావార్లు త్రిపాల్ సింగ్, రహీమ్, జి పి ఓ లు పాల్గొన్నారు.

## కౌన్సిలర్,కుటుంబసభ్యులను పరామర్శించిన విప్



**వేములవాడ,జులై,8:ప్రజాజ్యోతి.**ఇటీవల వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ ఏల్ల శ్రీనివాస్ తండ్రి రాజయ్య అకస్మాత్తుగా పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం కౌన్సిలర్ ఏల్ల శ్రీనివాస్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు

- –వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, మిషన్ భగీరథ శాఖ అధికారులు నీటి నాణ్యతను పరీక్షించాలి
- పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -08 (ప్రజాజ్యోతి)** జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పంచాయతీరాజ్ ఇతర శాఖల అధికారులు చర్యలు తీసుకుంటూ.. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ సేవలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్ శాఖ, మున్సిపల్ అధికా రులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాల నియంత్రణ సాధ్యమని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే తప్పకుండా పాటించాలని గ్రామాల్లో గ్రామస్థాయి అధికారులు.. మున్సిపాలిటీలో సంబంధిత అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి నిలువ నీటిని ఉండకుండా చూడాలని పరిసరాలు పరిశుభ్రంగా చూసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎక్కడైనా జ్వరాల వ్యాప్తి ఉంటే వెంటనే ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని, కావాల్సిన మందులు వైద్యం అందజేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని, క్లోరినేషన్ పక్కాగా చేయించాలని స్పష్టం చేశారు. అలాగే పట్టణాలు, గ్రామాల్లోని ఆర్ఓ ప్లాంట్లను తనిఖీ చేయాలని నీటి నాణ్యత పరీక్షలు చేయాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఆర్ఓ ప్లాంట్లు తనిఖీ చేయాలని సూచించారు.



వైద్యులు తమ పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన అవగాహన కల్పించాలని ఆదేశించారు.మండల వైద్య అధికారులు అన్ని శాఖల అధికారులతో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధులు, అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛమైన నీటిలో డెంగ్యూ దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని దీనిపై అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణాల్లో ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే నిర్వహించాలని ఆదేశించారు వర్షాలు కురిసిన మరుసటి రోజు నీటి నిలువలు ఉన్నచోట కచ్చితంగా డ్రై డే నిర్వహించాలని నీటి నిల్వలు ఎక్కువగా ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయాలని బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు. ఓపెన్ ప్లాట్లు ఉన్న గ్రామాలు, పట్టణాల్లోని యజమానులకు నోటీసులు జారీ చేసి నీరు నిలువ ఉండకుండా చూసుకునేలా చూడాలని అధికారులు సైతం మీరు నిలువ ఉండకుండా చూడాలని ఆదేశించారు.

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలపై అవగాహన కల్పించాలి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలు పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గర్భిణుల నమోదు 100 శాతం చేయాలని, వారికి క్రమం తప్పకుండా పరీక్షలు వైద్యం, మందులు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీలు అయ్యేలా చూడాలని, నార్మల్ డెలివరీలు అయ్యేలా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. అన్ని రకాల వ్యాక్సిన్ల పంపిణీ లక్ష్యం 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. హెచ్ పీ వీ వ్యాక్సిన్ పంపిణీ లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. టీబీ పరీక్షలు నిరంతరం చేయాలని నిర్ధారణ అయిన వారికి మందులు, పోషకాహారం అందేలా చూడాలని ఆదేశించారు. ఎన్ సీ డీ స్క్రీనింగ్ పరీక్షలు పక్కాగా నిర్వహించాలని తెలిపారు. వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించాలని సీజనల్ వ్యాధులను నేపథ్యంలో కావలసిన మందులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆస్పత్రులకు వచ్చే వారికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

**ఘన వ్యర్థాల నిర్వహణపై రూపొందించిన నమూనా ఆవిష్కరణ**

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రజలందరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ--2026 పై అవగాహన కల్పించేందుకు నాలుగు రంగుల చెత్త డబ్బాలతో చెత్తను వేరు చేసే విధానాన్ని సూచించే నమూనాను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.చెత్తను తడి, పొడి, హానికరమైన, ప్రత్యేక చెత్తగా వేరు చేసి గ్రామ పంచాయితీ సిబ్బందికి అందించాలని కోరారు. చెత్తను సరైన విధంగా వేరు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని, ఈ నియమాలను అందరూ పాటించాలన్నారు.సమీక్ష సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, డీసీ హెచ్ ఎస్ రవీందర్, మిషన్ భగీరథ ఈఈ లు అన్వర్, సుమలత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్,ద్విచక్రవాహనాలు దొంగలు అరెస్ట్,వేములవాడ వీర ప్రసాద్



**వేములవాడ,జులై,7:ప్రజాజ్యోతి.** వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్ జిల్లా స్థాయిలో సెల్‌ఫోన్‌లు ద్విచక్రవాహనాలను దొంగతనం చేస్తున్న ఇద్దరు నింది తులను వేములవాడ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి, వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ తెలిపారు. తేదీ 07.07.2026 న వేములవాడ టౌన్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా, వారు కరీంనగర్‌కు చెందిన దుర్గం సాయి కృష్ణ (23 సంవత్సరాలు) మరియు లిఎస్‌కే సల్మాన్ (25 సంవత్సరాలు)లిగా గుర్తించారు. విచారణలో నిందితులు కరీంనగర్ మరియు వేములవాడ ప్రాంతాల్లో సెల్‌ఫోన్‌లు, మోటార్ సైకిళ్లు మరియు ఇతర వస్తువుల దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వీరి వద్ద నుండి ఒక దొంగిలించిన లిహీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్ (నెం. ఏ.పి. 15 ఏ ఏస్ 2592)లితో పాటు మొత్తం 5 సెల్‌ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు దొంగిలించిన వస్తువులను విక్రయించి, వచ్చిన డబ్బును మద్యం సేవించడం మరియు ఇతర విలాసాలకు ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీ వీర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేయకుండా బయటకు వెళ్లకూడదని, విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా ఉంచవద్దని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. గతంలో ఈ ఇద్దరి నిందితులపై కరీంనగర్ మరియు కొత్తపెల్లీ పోలీస్ స్టేషన్లో దొంగతనం మరియు గంజాయి కేసులో నమోదు అయి జైలు కూడా వెళ్ళినారు అంతర్ జిల్లా సెల్‌ఫోన్, ద్విచక్ర వాహన దొంగలను అరెస్ట్ చేసి, దొంగిలించబడిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి చేసిన ఎస్ఐ శ్రీ రామ్మోహన్, పీసీ గోపాల్, పీసీ ఖాజా ఇమ్రానుద్దీన్, పీ.సీ. సల్మాన్ లను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వేములవాడ శ్రీ వీర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన పోలీసులు :సిఐ వెంకటేష్....



**ఎల్లారెడ్డిపేట జులై 7 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వ్యవసాయ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ నిర్వహించారు కల్తీ విత్తనాలు అమ్మకుండా జాగ్రత్త వహించాలని రైతుకు విత్తనాలు కొన్న వెంటనే బిల్లులు రాసీదులు ఇవ్వాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ఎస్ఐ రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

# రామగుండంలో ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు

## : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## ...ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలి

## ...గుడిసె రహిత నగరమే లక్ష్యంగా అధికారులకు దిశానిర్దేశం



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 07 ప్రజా జ్యోతి;** రామగుండం నియోజకవర్గంలో పేద ప్రజలందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేయడమే లక్ష్యమని, ఇందుకోసం రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ గృహ వసతి కల్పించే దిశగా చేపడుతున్న చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఉన్న ఎల్-1 (రా1), ఎల్-2 (రా2) దరఖాస్తులను గెజిటెడ్ అధికారులు రాబోయే రెండు రోజుల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మొదటి, రెండవ దశల్లో ఇందిరమ్మ కమిటీల నుంచి అందిన జాబితాను చాలా జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రస్తుతానికి గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. నగరాన్ని గుడిసెలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా చూడాలని కోరారు. నిబంధనల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి, ఎల్-2 జాబితాలో ఉన్న అర్హులను ఎల్-1కు పంపడం ద్వారా అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఆర్డీవో గంగయ్య, ఈ. డి. యం. కవిత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సదర్ పెద్దమనిషికి సన్మానం..



**రామడుగు, జులై 9 (ప్రజా జ్యోతి)** రాముడు మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం నూతన సదర్ పెద్ద మనిషిగా రాగం లచ్చయ్య ఎన్నికైన సందర్భంగా సర్పంచ్ ఎండి మోయిన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నా వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# పెగడపల్లిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




పెగడపల్లి,జూలై 7(ప్రజా జ్యోతి): పెగడపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ జెండా గద్దె వద్ద మండల ఇన్‌చార్జి సుంకే దుర్గాప్రసాద్ జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక న్యాయం, మాదిగల హక్కుల పరిరక్షణ, ఎస్సీ వర్గీకరణ సాధన లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా నిరంతర ఉద్యమం సాగించిందని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తిని ప్రతి కార్యకర్త కొనసాగిస్తూ సామాజిక సమానత్వ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉద్యమ విజయాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచులు మోకెనపల్లి గోపాల్, ఏల్కటూరీ రవి, మాజీ ఎంపీటీసీ బొమ్మన స్వామి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పెగడపల్లి మండల అధ్యక్షుడు దీకొండ మహేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శనిగరపు కాంత, మండల నాయకులు రాచర్ల భూమయ్య, సురేష్, శీను, అంజయ్య, ఎల్లయ్యతో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల విక్రయాలపై అప్రమత్తం.. ఎరువులు, విత్తనాల దుకాణాల తనిఖీ



**ముస్తాబాద్, జులై 7 ( ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ముస్తాబాద్ ఎస్సై జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం ఆవునూర్, ముస్తాబాద్ గ్రామాల్లోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించవద్దని దుకాణ యజమానులను హెచ్చరించారు. అధికారిక అనుమతులు, లైసెన్సులు, నిల్వలు, విక్రయ రికార్డులను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జ్యోతి స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులనే రైతులకు విక్రయించాలని సూచించారు. అలాగే రైతులు కూడా అధికారిక లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేసి, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రభుత్వం, అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాదారులు,గంజాయి నిందితుడి బైండోవర్



**కరీంనగర్ క్రైం,జులై 08,ప్రజాజ్యోతి:** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానుల డ్రైవర్లతో పాటుగంజాయి కేసులో నిందితుడైన బట్టి శివను పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ఎదుట బుధవారం హాజరుపరిచారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన ట్రాక్టర్ యజమానులు,డ్రైవర్లను పోలీసులు తీవ్రంగా హెచ్చరించారు.భవిష్యత్తులో మళ్లీ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేయడం తో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తామని సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.అనంతరం వారి నుంచి జామీనుదారుల సంతక ాలు, బాండ్లు తీసుకుని విడుదల చేశారు.అదేవిధంగా గంజాయి కేసు నిందితుడు బట్టి శివను కూడా హెచ్చరించారు.భవిష్యత్తులో మళ్లీ మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలకు పాల్పడితే రూ.1 లక్ష జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం అతడిని కూడా బాండ్‌పై విడుదల చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ఎదుట హాజరుపరిచిన వారిలో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు గట్టు సంపత్, ఒత్తూరి మధూకర్, కుంభం వెంకటేశ్, వరికొప్పుల అంజనేయులు, వరికొప్పుల తిరుపతితో పాటు గంజాయి కేసు నిందితుడు బట్టి శివ ఉన్నారు.అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## ముఖ్యమంత్రిగా. వైయస్ రాజశేఖర్ రెడ్డి .సేవలు వెలకట్టలేనివి.



**కాల్వ శ్రీరాంపూర్ జూలై 8 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ.జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధ వారం రోజున ఘనంగా నిర్వహించారు .ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. వైస్ చైర్మన్ రాజమల్లు .కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యండి మునీర్. మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్. మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య .మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. ఉప సర్పంచ్ గోలి సుధాకర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్వేష్ .తాండ్ర కృష్ణ. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సనుగుల పోచమ్మ బోనాలకు హాజరు అయిన రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు, రెడ్డబోయిన.గోపి

**వేములవాడ,జులై,8:ప్రజాజ్యోతి.**వేములవాడనియోజకవర్గంలోనిచంద ుర్తిమండలంసనుగులగ్రామంలోనిర్వహించినశ్రీపోచమ్మఅమ్మవారిబ ోనాలపండుగమహోత్సవానికిముఖ్యఅతిథులుగాభారతీయజనతాపా ర్టీరాజన్నసిరిసిల్లజిల్లాఅధ్యక్షులురెడ్డబోయిన.గోపిబీజేపీరాష్ట్రఅధికారప్ర పతినిధి,వేములవాడనియోజకవర్గఇన్‌చార్జ్డాక్టర్,చెన్నమనేనివికాస్‌రా వు,సతీమణిడాక్టర్.చెన్నమనేనిదీప హాజరయ్యారు.ఈసందర్భం ావారుశ్రీపోచమ్మఅమ్మవారినిభక్తిశ్రద్ధలతోదర్శించుకునిప్రత్యేక పూజలునిర్వహించి,ప్రజలందరూఆయురారోగ్యాలు,సుఖస ంతోషాలతోఉండాలనిప్రార్థించారు.అనంతరంఆలయకమిటీసభ్యుల ు రెడ్డ బోయిన గోపి, చెన్నమనేని. దీప శాలు వాలతోసన్మానించారు ఈకార్యక్రమంలోబిజ ెపిరాష్ట్రనాయకులుఅ ల్లాడి.రమేష్,బీజే పీజిల్లాప్రధానకార్యదర్శిసిరికొండశ్రీనివాస్,మండలఅధ్యక్షులుమోకి



లేవిజయేందర్,రామారావుపల్లెగ్రామసర్పంచ్,నరుగుల.వాణిగంగని ్వామిబిజెపిసీనియర్నాయకులు.సురేష్,వంతడుపుల.సుధాకర్,గణేష్, దేవయ్య,మల్లేశం,లక్ష్మీరాజం,చిర్రం.తిరుపతి,మేకల.జలంధర్,రేగు ల.శ్రీకాంత్,హనుమయ్యచారి,చింతకుంట.సాగర్,రమేష్,బి.జె.పి,ఎ ార్టీ,నాయకులు,కార్యకర్తలు,ఆలయకమిటీసభ్యులు,గ్రామప్రజలుమ హిళలుయువకులుపాల్గొన్నారు.

# పరిశోధనల్లో నూతన సాంకేతికతలను అందిపుచ్చుకోవాలి-

## – ఆచార్య ఉమేశ్” – ఔషద ఆవిష్కరణలపై సదస్సు



**కరీంనగర్ టౌన్, జులై 08 (ప్రజాజ్యోతి )** శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో “సహజ సిద్ధ ఔషధాల ఆవిష్కరణలో కృత్రిమ మేధస్సు పాత్ర” అనే అంశంపై ఒకరోజు సదస్సు నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి శాతవాహన ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన సాంప్రదాయ వైద్య విజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికత అయిన కృత్రిమ మేధస్సుతో అనుసంధానించడం ద్వారా మానవాళికి ఉపయోగపడే అద్భు తమైన, సురక్షితమైన సరికొత్త ఔషధాలను కనుగొనవచ్చని అన్నారు. పరిశోధనల్లో ఇలాంటి నూతన సాంకేతికతలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.?ఈ సదస్సుకు గౌర వ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పెద్దపల్లి మాట్లాడుతూ సహజ సిద్ధమైన మూలికా ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్త గుర్తింపు రావాలంటే శాస్త్రీయమైన డేటా, పరిశోధనలు ఎంతో అవసరమన్నారు. ?ఈ సదస్సులో ముఖ్య వక్తగా హైదరాబాద్‌లోని (సి ఎస్ ఐ ఆర్) ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, సెంటర్ ఫర్ నేచురల్ ప్రొడక్ట్ అండ్ ట్రెడిషనల్ నాలెడ్జ్ చీఫ్ సైంటిస్ట్ ఢ హెడ్ డాక్టర్ కె. నాగయ్య హాజరై ప్రసంగిస్తూ సాంప్రదాయ మూలికల నుండి తక్కువ సమయంలో, ఖచ్చితత్వంతో ఔషధ కణాలను వేరు చేయడానికి ఏ ఐ అల్గారిథమ్స్, మెషిన్ లెర్నింగ్ ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో, సమకాలీన సమాజంలో కొత్త తరహా ఉత్పత్తులను కృత్రిమ మేధస్సు సహాయంతో తయారు చేసుకోవడంలో నేర్చుకునే మెలకువలను ఆయన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తూ కృత్రిమ మేధస్సు ద్వారా వైద్య ఆరోగ్య రంగానికి సంబంధించిన ఫార్మసీకి సంబంధించిన అనేక మూలకాలను, ఔషధాలను అతి తక్కువ ఖర్చుతో తయారుచేసి మానవాళికి అందించవచ్చని తెలియజేశారు.?ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా డా. ఎస్. రమాకాంత్ (ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్), డాక్టర్ జయంతి కన్వీనర్ గా వ్యవహరించగా , డా. సరసిజ, నమ్రత సహకరించారు.?ఈ సదస్సులో కళాశాల అధ్యాపకులు డా. క్రాంతి, డా. శ్రీశైలం, డా. శ్రీవిద్య, డాక్టర్ రాజు, డా.విజయ్ కుమార్, డా.మల్లారెడ్డిలతో పాటు ఫార్మసీ, కెమిస్ట్రీ విభాగాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని, వక్తతో ముఖాముఖి చర్చలు జరిపారు.

# మేడిపల్లిలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

**మేడిపల్లి: జులై 8 ప్రజాజ్యోతి** మండలంలోని మేడిపల్లి గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బుధవారం అధికారులు పరిశీలించారు. బీఎల్‌వోలు చేపడుతున్న ఇంటింటి సర్వే, ఫారాల పంపిణీ, స్వీకరణ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కుమారి కన్నం హరిణి, తహసీల్దార్ పి. మునీందర్, ఆర్ఐ మంగ్య నాయక్, జీపీఓలు గంగారెడ్డి, మానస పాల్గొన్నారు. ఓటర్లు ఫారాలను పూర్తిగా నింపి బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను బీఎల్‌వోలు యాప్‌లో సకాలంలో అప్‌లోడ్ చేసి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.



# చోరీలు, గంజాయి అక్రమ రవాణాపై కఠిన నిఘా ఉంచాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

## బీర్ పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ


## కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల పరిశీలన

## ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశం



**బీర్‌పూర్, జూలై 8 (ప్రజా జ్యోతి):** జిల్లాలో చోరీలు, గంజాయి విక్రయాలు, అక్రమ రవాణా లాంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో బుధవారం ఆయన బీర్ పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల పురోగతి, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, బీట్ వ్యవస్థ అమలు తీరును ఎస్పీ నిశితంగా సమీక్షించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజా ఫిర్యాదులపై ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజల్లో భద్రతాభావం కల్పించడానికి విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని, కావున సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలను తరచుగా సందర్శించి పూర్తి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా పైఅధికారులకు తక్షణమే సమాచారం అందించాలన్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలను అరికట్టాలని, ముఖ్యంగా యువత గంజాయి లాంటి మాదకద్రవ్యాల బారిన పడకుండా గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించినప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో బీర్ పూర్ ఎస్.ఐ రాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంతకం ఫోర్జరీ: జగిత్యాలలో కలకలం



**జగిత్యాల టౌన్, జూలై 8 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఉదంతం జగిత్యాలలో తీవ్ర కలకలం రేపుతోంది. జగిత్యాల మున్సిపాలిటీలో కమిషనర్ సంతకం ఫోర్జరీ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన అధికారిక ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. హౌస్ నంబర్ 3-5-128కు సంబంధించిన మున్సిపల్ అసెస్‌మెంట్ సర్టిఫికేట్‌ను నకిలీదిగా సృష్టించి, దానిపై కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అదే నకిలీ పత్రాన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం ఉపయోగించినట్లు సమిండ్ల రాజేష్‌పై కేసు నమోదైంది. ఈ ఫిర్యాదుపై అన్ని కోణాల్లో లోతుగా విచారణ చేపట్టిన పోలీసులు, దర్యాప్తులో వాస్తవాలు నిర్ధారణ అయితే నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# సమిష్టి కృషితో ప్రభుత్వ పాఠశాలకు పెరిగిన విద్యార్థులు



**మేడిపల్లి:జూన్ 8 ప్రజా జ్యోతి** కల్వకోట కాంప్లెక్స్ పరిధిలోని దమ్మన్నపేట ఎంపీపీ ఎస్ పాఠశాలలో సమిష్టి కృషితో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గత విద్యా సంవత్సరంలో 28 మంది మాత్రమే ఉన్న విద్యార్థుల సంఖ్య ఈ విద్యా సంవత్సరంలో 70కి చేరింది.గ్రామ సర్పంచ్ తౌగరి రాజమణి--లక్ష్మీపతి, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి చేపట్టిన ప్రత్యేక చర్యలతో ఈ పురోగతి సాధ్యమైంది. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు త్రిలోచన్‌రెడ్డి వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# సర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలని అధికారులకు ఆర్డీవో ఆదేశం



**(కోరుట్ల,ప్రజాజ్యోతి,జూలై 8)** కోరుట్ల మున్సిపాలిటీలోని ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ పనులు వేగవంతం చేయాలని కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు పట్టణంలోని 25వ వార్డులో వార్డు కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్ ఆధ్వర్యంలో మార్కండేయ మందిరం ఆవరణలో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ ను ఆర్డిఓ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సవరణ లేని ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని బిఎల్ఓ లకు ఆదేశించారు ఫారాల పంపిణీ సేకరణతో పాటు డిజిటలైజేషన్ పనులు కూడా నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ చైతన్య, 25 వ వార్డు కౌన్సిలర్ కలాల రాధా సాయిచంద్, బిఎల్వోలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సన్షైన్ హాస్పిటల్ అక్రమాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేయాలి: ఏఐఎఫ్ బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్

**కరీంనగర్ టౌన్, జూలై 08 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరంలోని సన్షైన్ హాస్పిటల్స్ యాజమాన్యం సాగిస్తున్నట్లు ఆరోపిస్తున్న చట్టవిరుద్ధ చర్యలు, నార్కోటిక్ డ్రగ్స్ దుర్వినియోగంపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఫా×ఖీదీ) జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. సన్షైన్ ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో బండారి శేఖర్ మాట్లాడారు. ఈ సమావేశంలో 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల, తంగేళ్ల కిరణ్ కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామెర బద్రి నేత, రావుల ఆదిత్య, నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ జిల్లా ఔషధ నియంత్రణ శాఖ గతంలో సమర్పించిన నివేదిక ప్రకారం సన్షైన్ హాస్పిటల్లో నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబాన్సెస్ మందుల వినియోగంలో అక్రమాలు జరిగినట్లు జిల్లా వైద్యాధికారికి నివేదిక అందించారని తెలిపారు. ఇంత తీవ్రమైన అంశంపై ఇప్పటి వరకు ఆసుపత్రి యాజమాన్యంపై గానీ, సంబంధిత వైద్యులపై గానీ క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు. కొంతమంది ప్రభుత్వ అధికారులు ఆసుపత్రి యాజమాన్యానికి చట్టవిరుద్ధంగా సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనివల్ల ప్రజల ఆరోగ్య భద్రతకు ముప్పు ఏర్పడుతోందని అన్నారు. సన్షైన్ హాస్పిటల్ నిర్వహణ డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం-1940, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ నియమావళి-1945, ఎన్ డి పి ఎస్ చట్టం-1985 నిబంధనలకు




విరుద్ధంగా ఉందని డ్రగ్ ఇన్స్పెక్టర్ నివేదికలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వైద్యుల ప్రాక్టీస్ లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్కు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే సన్షైన్ హాస్పిటల్ లో ఫైర్ అనుమతులు లేవని, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లలో లోపాలు ఉన్నట్లు ఫైర్ అధికారుల పునఃసమీక్ష నివేదికలో తేలిందని ఆరోపించారు. ఇలాంటి లోపాలు ఉన్న ఆసుపత్రికి కేవలం జరిమానా విధించి వదిలేయడం సరైన చర్య కాదన్నారు.